

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 3 జూలై 2024 12 పేజీలు


## అర్హులందరికి "గృహాజ్యోతి" అందేనా!

- డాటా నమోదులో లోపాలు
- ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న అర్హులు



**సూర్య - సుల్తానాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల్లో ఒకటైన గృహ జ్యోతి పథకం అర్హులందరికీ అందు తుందా.. లేదా అనే అయోమ యంలో లబ్ధిదారులు కొట్టుమి ట్టాడుతున్నారు. గృహాజ్యోతి పథకం లబ్ధిదారుల డేటా ఎంట్రీ చేసే సందర్భంలో ఆపరేటర్లు చేసిన తప్పిదాలు అర్హుల పాలిట శాపంగా మారాయి. ప్రభుత్వం ప్రకటించిన మేరకు అన్ని అర్హతలున్నా 200 యూనిట్ల లోపు విద్యుత్ ను ఉచితంగా పొందే అవకాశం చాలామంది కోల్పోయారు. గత ఏడాది డిసెంబరు 8 నుంచి ఈ ఏడాది జనవరి 6 వరకు ప్రజా పాలన సభలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించింది. 2లో

## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఆర్టీసిలో 3,030 ఉద్యోగాల భర్తీ

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రిలకు ధన్యవాదాలు
- నూతనంగా రెండు వేలకు పైగా బస్సులు కొనుగోలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు జాబ్ క్యాలెండరు ద్వారా పారదర్శకంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 3030 ఉద్యోగాల భర్తీ చేయడం జరుగుతుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ (మిగతా 2లో)



## కరీంనగర్ యూనియన్ బ్యాంక్‌లో అగ్ని ప్రమాదం

2లో



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

- భారీగా చెలరేగిన మంటలు...
- మంటలు అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించిన ఫైర్ సిబ్బంది













# అర్హులందరికీ "గృహజ్యోతి" అందేనా !

**సూర్య - సుల్తానాబాద్**

దర ఖాస్తుల్లో పథకాల లబ్ధి కోసం టిక్ పెడితే చాలు అని చెప్పడంతో దరఖాస్తుదారులు వివిధ పథకాల పేర్లతో కేటాయించిన బాక్స్ లో టిక్ పెట్టారు. డేటా నమోదులో పొరపాట్లు జరగడంతో గృహలక్ష్మి పథకానికి నాట్ అప్లయిడ్ అని ఎంట్రీ చేశారు. అట్టి దరఖాస్తుదారులందరికీ ఇప్పటి వరకు గృహలక్ష్మి పథకం అందడం లేదు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల వివరాలు నమోదు చేసే వెబ్ సైట్ లో ఎడిట్ ఆప్షన్ లేకపోవడంతో పొరపాట్లను సరిదిద్దే అవకాశం లేకుండా పోయింది. ఓ వైపు ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తుండగానే అధికారయంత్రాంగం ప్రత్యేక వెబ్ సైట్ ప్రారంభించి వేగంగా డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించడంతో ఆపరేటర్లు పొరపాట్లు చేశారు. దీంతో చాలామందికి గృహజ్యోతి పథకం వర్తించడం లేదు. ఎంపీడీవో కార్యాలయంల, మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటుచేసి మళ్లీ దరఖాస్తులు స్వీకరించారు. సిబ్బంది ఎడిట్ ఆప్షన్ లేదని చెప్పడంతో అర్హులు నిరాశ చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం శ్రద్ధ చూపి అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఆర్టీసిలో 3030 ఉద్యోగాల భర్తీ

*(మొదటి పేజీ తరువాయి)*

తెలంగాణ లో డిసెంబర్ 3 వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్ 9 న ఎన్నికల్లో చెప్పిన విధంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేశామని తెలిపారు.బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది 100 శాతం అక్యూపెన్సి దాటింది.కొత్త బస్సుల కొనుగోలు పై ప్రజా ప్రతినిధుల నుండి డిమాండ్స్ పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆర్టీసి నీ మరింత ప్రజల ముందుకు తీసుకుపోవాలని నిర్ణయం తీసుకున్నారు..అందులో భాగంగా ఆర్టీసి లో డ్రైవర్లు , శ్రామిక్,మెకానిక్ ఇలా 3035 ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి , మంత్రులందరికి శాఖ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.2014 తరువాత మొదటిసారి ఆర్టీసి లో రిక్రూట్మెంట్ ఇప్పుడే జరుగుతుంది..ఇప్పటికే కారుణ్య నియామకాల కింద ఆర్టీసి లో పనిచేస్తూ మరణించిన వారి పిల్లలకు 1000కి పైగా ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.ఇప్పటికే భారీగా కొత్త బస్సులు కొనుగోలు చేశాం...నూతనంగా మరో 2 వేలకు పైగా బస్సులు కొనుగోలు చేస్తున్నాం..33 జిల్లా కేంద్రాల నుండి రాష్ట్ర రాజధానికి ఏసీ బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నాం..ప్రతి మండల కేంద్రం నుండి కూడా రాజధాని కి బస్సులు నడపాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గతంలో తీసుకున్న బకాయిలు , పిఎఫ్, కోఆపరేటివ్ సెస్ ,బ్యాంకు అప్పులు తీర్చడానికి పనిచేస్తున్నాము.2013 లో ఉన్న పెండింగ్ ఏరియాంట్స్ 280 కోట్లు పెండింగ్ బకాయిలు పూర్తి చేస్తున్నాం..ఇప్పటికే 80 కోట్లు పూర్తి చేశాం..200 కోట్లు ఆర్టిక ఇబ్బందులు వల్ల ఆలస్యమైనా ప్రతి కార్మికుడికి చెల్లిస్తామని తెలిపారు.

# పట్టణ అభివృద్దే మా ధ్యేయం..

## -ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసమే ప్రజల వద్దకు - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి పట్టణంలోని 04, 23 వార్డులను మంగళవారం రోజున ఉదయం స్థానిక మున్సిపల్ అధికారులతో , కౌన్సిలర్లతో కలిసి పెద్దపల్లి పట్టణ సమస్యల పరిష్కారానికై వార్డులను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలోని 4 , 23 వార్డుల్లో సందర్శించినప్పుడు వార్డు సమస్యలను అడిగి తెలుసుకుంటూ వార్డులోని సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. వార్డుల్లో డ్రైనేజ్ సమస్య రోడ్ల సమస్యలను



రానున్న రెండు నెలల్లో పూర్తి చేస్తామని గత ప్రభుత్వం నిర్లక్షం వలనే పెద్దపల్లి పట్టణం సమస్యలా వలయంగా తయారు కావడం జరిగింది అని అమృత్ పథకంలో రూ. 22 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. పట్టణంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా చేసి, త్రాగు నీటి, రోడ్ల, డ్రైనేజీ, పరిశుభ్రత సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపల్లి పట్టణంలో సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, స్థానిక కౌన్సిలర్ల దృష్టికి తీసుకువచ్చినా తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. నాలుగవ వార్డు సందర్శనలో భాగంగా స్థానిక కౌన్సిలర్ కొంతం శ్రీనివాస్ రెడ్డి గారు ఇటీవల కాలంలో గుండె పోటు తో మరణించగా వారిని స్మరించుకుంటూ వారి నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వివిధ శాఖల అధికారులు, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మొదట భద్రత... రెండోది ఉత్పత్తి

## -ఆర్జీ-3 జిఎం నరేంద్ర

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ–3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత ,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర రావు మంగళవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి -1, ఓసిపి -2 ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాల పై చర్చించారు. ఆర్జీ -3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ,



లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించు కోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించు కోవాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాలం తీసుకోవలసిన జాగ్రత్తలను తూచ తప్పక పాటించాలని, వర్షాకాలం ఉత్పత్తి కి అంతరాయం కలుగ కుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏ.జీ.ఎం పోకూరీ శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు నలజాల రాధాకృష్ణ, కుర్మ రాజేందర్, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, డి.జి.ఎం.ఐ.ఈ.డీ కే.చంద్ర శేఖర్, ఏరియా సర్వే అధికారి డి. జనార్ధన రెడ్డి, పర్యావరణ అధికారి పి.రాజా రెడ్డి, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కే.వి.రామరావు, నాణ్యత అధికారి బీ.వి.సత్య నారాయణ, లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ యూనియన్ బ్యాంక్ లో అగ్ని ప్రమాదం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ బస్టాండ్ కాంప్లెక్స్ లో గల యూనియన్ బ్యాంకులో సోమవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ద్వారా ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న కరీంనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది హుటాహుటినా సంఘటనలు చేరుకొని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నించారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండడంతో సమీప మానకొండూరు ఫైర్ ఇంజన్ కూడా ప్రమాద స్థలాన్ని చేరుకొని రెండు ఫైరింజల ద్వారా మంటలను అదుపు చేశారు. ఫైర్ సిబ్బంది నాలుగు గంటల పైగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఫైర్ సిబ్బందిలో గల హోంగార్డుకు గాయాలయ్యాయి. బ్యాంకులోని కంప్యూటర్లు ,దస్తావేజులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి.

## శంకర్ లింగంను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

**సూర్య - మానకొండూర్ :**

గట్టుదుద్దేనపల్లి గ్రామానికి చెందిన గొర్రెపల్లి శంకర్ లింగం ను మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల గొర్రెపల్లి శంకర్ లింగం తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గట్టుదుద్దేనపల్లి గ్రామంలో శంకర్ లింగం తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్, కనకం రాజేశం, నీరటి మొగిలి, నారాయణ, శ్రీనివాస్, నాగపూర్ శ్రీనివాస్, చొక్కారావు రాజకుమార్, కోటయ్య, కొండ లక్ష్మయ్య, ఆకుల బాబురావు తదితరులు ఉన్నారు.



## అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో ఎస్సీ కులస్తులు పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. ప్రతి వీధి నుండి బోనాలు ఎత్తుకొని కోలాట నృత్యాలతో బస్టాండ్ కూడలి నుండి ఎల్లమ్మ తల్లి గుడి వరకు ర్యాలీగా వెళ్లారు. రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించి గ్రామము సుభిక్షంగా పాడిపంటలతో ఆయురారోగ్యాలతో ప్రతి ఒక్కరు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు పులాల మొండయ్య, దాసరావు రాజయ్య, దాసరవు బత్తయ్య, దాసరవు సమ్మయ్య, దాసరవు రాజయ్య, ఎస్సీ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడి ఉదయనందన్ రెడ్డి దాతృత్వం

**సూర్య, వీణవంక**



యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి విద్యార్థుల పాలిట దైవంగా మారాడు. ప్రతి నెల విద్యార్థుల భవిష్యత్తు కోసం డబ్బులను పంపిణీ చేస్తున్నాడు. చదువు ద్వారానే సమాజంలో మంచి మార్పు వస్తుందని వీణవంక గ్రామంలో 220 అనాథ, నిరుపేద విద్యార్థులకు యుప్ టీవీ అధినేత పాడి ఉదయ నందన్ రెడ్డి నెలకి వెయ్యి చొప్పున ఆర్థిక సాయం అందించే దానిలో భాగంగా రెండు నెలల స్కాలర్ షిప్ లను తన సిబ్బంది ద్వారా మొత్తం రూ. 2000 లను 220 మందికి రూ. 4,40,000 రూపా యల స్కాలర్ షిప్ లను విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కోసం మంచి నాణ్యమైన విద్యను వీణవంక గ్రామంలోని విద్యార్థులకి అందించాలనే గొప్ప లక్ష్యంతో ప్రతినెల విద్యా ర్థులకు స్కాలర్ షిప్ లను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్ షిప్స్ విభా గం వీణవంక మండల బ్రైట్ లైఫ్ కో – ఆర్డినేటర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా లావణ్య

**సూర్య, హుజూరాబాద్**



హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన బండారి లావణ్యను ముదిరాజ్ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ నియమించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం తాను శక్తివంచన లేకుండా నాయకుల సహకారంతో సూచనలతో పని చేస్తానని, తన నియామకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.





# నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారాను

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో విభేదాలు లేవు -కేటీఆర్ నాపై చేసిన విమర్శలు వారి విజ్ఞతకే వదిలేస్తున్న

## -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాలలోని పద్మనాయక మినీ కళ్యాణ మండపంలో మంగళవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ రైతు పక్షపాతి అని, ముఖ్యమంత్రి వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారన్నారు. ఆరు గ్యారంటీ లు అమలు చేస్తారు అని నమ్మకం ఉందని, ఆయన ప్రజల పక్ష పాతి అన్నారు. తనకు ముఖ్యమంత్రి, మంత్రులు, సహచరులు అందరి సహకారం ఉందన్నారు. జగిత్యాల పట్టణం లో ఎక్కడా లేని విధంగా 4500 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాలు కల్పించడం లో కొంత ఆలస్యం అయ్యిందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రు లు సహకారం తో డబల్ బెడ్ రూం ఇండ్ల కు 32 కోట్ల 16 లక్షల నిధుల మంజూరుకు జీవో తీసుకురావడం జరిగిందని వివరించారు. 20 వేల మంది బీద మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు.నాది రాజ కీయ కుటుంబం, మా కుటుంబం లో మాకునూరి శ్రీరంగ రావు,మాజీ మంత్రి చొక్కా రావు మా కుటుంబ సభ్యులు మంత్రులు,ఎమ్మెల్యే లుగా కొనసాగారు. గతంలో కాంగ్రెస్ అధికారం లో ఉంటే టిడిపి కి ఎల్ రమణ కు మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారం లో ఉంటే బిఅర్ఎస్ పక్షాన పోటీ చేయటం జరిగిందన్నారు. తాను పోటీ చేసే నాటికి బిఅర్ఎస్ లో ఎంపీటీసీ, జెడ్పిటీసీ, కౌన్సిలర్ సభ్యులు ఎన్నికలకు అభ్యర్థుల కూడా లేరు మాజీ ఎంపీ కవిత సహకారం తో రాజకీయాలకు రావడం జరిగిందని చెప్పారు. డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం ముగ్గురు గుత్తేదారులు వచ్చి వెళ్ళిపోతే దగ్గరి వ్యక్తిని తీసుకువచ్చి పేద మధ్యతరగతి ప్రజల కోసం వాటిని పూర్తి చేయటం జరిగింది.



ప్రజా స్వామ్యం లో అధికార పక్ష పార్టీ తో పని చేయటం వల్ల నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయటం సాధ్యం అవుతుంది అని అభిప్రాయ పడ్డారు.బి అర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ విమర్శ వారి విజ్ఞతకే వదిలేస్తాం, కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన వారినీ గతం లో బి అర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వానించలేధా అని వారిని ప్రశ్నిస్తున్న అన్నారు. ప్రజా స్వామ్యం లో హుందా తనం తో రాజకీయాలు చేయాలని హితవు పలికారు.బి అర్ ఎస్ వేదిక పై నన్ను విమర్శించిన ప్రతి ఒక్కరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి అన్నారు. నాపై చేసిన తప్పుడు ఆరోపణలు ఖండిస్తున్నా, నా ఆర్థిక పరిస్తితి గురించి నాకు భయం లేదు. నా ఆర్థిక పరిస్తితి ప్రజలందరికీ తెలుసు.సేవా భావం తోనే రాజకీయాలకి వచ్చా అన్నారు . జగిత్యాల నియోజకవర్గ సమగ్ర అభివృద్ది కోసం కాంగ్రెస్ పార్టీ లో చేరటం జరిగింది అని వివరించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్

## - మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో ప్రతి సమస్యకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కార మార్గం చూపాలని జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ప్రతి మంగళవారం ప్రజా దర్బార్ నిర్వ హించడం జరుగుతుందని మున్సి పల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. పట్టణ ప్రజలు మీ వార్డులో మురుగునీరు చెత్త డ్రైనేజీ ఏ సమస్య ఉన్న ప్రజాదర్బార్లో నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చని దానికి పరిష్కారం సంబంధిత అధికారుల తో కలిసి సమస్య పరిష్కరించే దిశగా మేమందరం కృషి చేస్తామన్నారు. జగిత్యాల పట్టణ ప్రజల ఆరోగ్యం అభివృద్ధి కొరకు మీరు మాతో కలిసి నడవాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణ శివారులోని జంబి గద్దె ప్రాంతంలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు గుర్తించగా మంగళవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పరిశీలించారు. కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కోరుట్ల పరిధిలో గుర్తించిన 20 ఎకరాల ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ ఆర్డీఓ ఆనంద్ కుమార్ తొ కలిసి పరిశీలించారు. గుర్తించిన భూమికి సర్వే చేసి హద్దులను నిర్ణయించాలని ఆర్డీవో ని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఆనంద్ కుమార్, తాసిల్దార్ఇట్యాల కిషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య కోరుట్ల రూరల్**



మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కోరుట్ల నియోజకవర్గ పరిధిలో Sy.No. 923 లో గుర్తించిన 20 ఎకరాల ప్రభుత్వ భూమిని మంగళవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆర్డీఓ ఆనంద్ కుమార్ తొ కలిసి పరిశీలించారు. గుర్తించిన భూమికి సర్వే చేసి హద్దులను నిర్ణయించాలని ఆర్డీవో ని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట బి సత్యప్రసాద్ ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఎమ్మార్వో, అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్‌కు సన్మానం

**సూర్య మెట్‌పల్లి టౌన్**



డాక్టర్స్ డే సందర్భంగా పట్టణానికి చెందిన స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్. ఎస్. పద్మ రెడ్డి ని గోదావరి అర్బన్ బ్యాంక్ మెట్‌పల్లి బ్రాంచ్ మేనేజర్ జోగ నవీన్ కుమార్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, గణేష్, అన్నపూర్ణ, రసూల్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**సూర్య, కోరుట్ల టౌన్**



ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి, పర్యావరణాన్ని పరిరక్షిద్దామని మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి అన్నారు. మంగళవారం పట్టణంలో ఉన్న కిరాణా దుకాణాల తనిఖీలు చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న, కాలం చెల్లిన తినుబండారాలు దుకాణాల్లో ఉంచిన వారికి జరిమానాలు విధించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు తమ దుకాణాలలో ఉన్న తినుబండారాల ఎక్స్పైరీ డేట్ ను ఎప్పటికప్పుడు చూసుకొని ఎక్స్పైరీ డేట్ అయిపోయిన తినుబండారాలను దుకాణం నుండి తొలగించాలి లేని యెడల భారీ జరిమానాలు విధించడమే కాకుండా చట్టరీత్యా చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, వార్డు ఆఫీసర్ ప్రసాద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాట్య ప్రదర్శనకు ఎమ్మెల్సీకి ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



తెలంగాణ బోనాల పండుగ సందర్భంగా జగిత్యాల మేదిని లలిత కళా క్షేత్రం వారి ఆధ్వర్యంలో జరిగే బోనాల పండుగ నాట్య ప్రదర్శన కార్యక్రమంకు హాజరుకావాల్సిందిగా మంగళవారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి కి నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు. అంతకుముందు పత్రికను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రదర్శనకు హాజరవుతానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ తదితరులు ఉన్నారు.

# రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని

## - పదేళ్ల బిజెపి పాలన ప్రజాస్వామ్య బద్ధంగా కొనసాగింది.

**సూర్య మల్యాల**



బిజెపి పదేళ్ల పాలనలో రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని దేశంలో హింసను ప్రేరేపిస్తున్నారని అవినీతి గురించి ప్రశ్నిస్తే ఈ డి,సి బి ఐ లతో దాడులు చేయిస్తున్నారని పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఓ రాజకీయ అజ్ఞాని చేసిన వ్యాఖ్యలు గా ఉన్నాయని బిజెపి మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ పోతారం ఎంపీటీసీ కొల్లూరు గంగాధర్ విమర్శించారు. మల్యాల మండల కేంద్రంలో మంగళవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన రాహుల్ గాంధీ హిందువులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. గత పదేళ్ల బిజెపి పాలనలో రాజ్యాంగానికి లోబడి మోదీ ప్రభుత్వం పని చేసిందని 370 ఆర్టికల్ రద్దు పౌరసత్వ సవరణ చట్టం రామాలయ నిర్మాణం పెద్ద నోట్ల రద్దు లాంటి అన్ని బిల్లులు కూడా రాజ్యాంగబద్ధంగా ఆమోదింపబడ్డాయనే విషయాన్ని రాహుల్ గుర్తెరగాలని అన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా కూడా ఒక మత ఘర్షణ జరగలేదని మణిపూర్లో జరిగిన హింసకు కాంగ్రెస్ పార్టీయే కారణమని అన్నారు ఈడీ,సీబీఐ సంస్థలు స్వయం ప్రతిపత్తి గల సంస్థలని అవినీతిపరులైన వారు ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీని కూడా వదిలే ప్రసక్తే లేదని మోడీ మొదటి నుంచి చెప్తున్నారని 60 ఏళ్లు అధికారంలో ఉండి ప్రజల సొమ్మును కాంగ్రెస్ నాయకులు దోచుకుని దాచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు . ముదిగంటి అనిత రాజురెడ్డి. ప్రధాన కార్యదర్శి నల్గొండ సురేష్. బండారి రాజు. సునాకుల శ్రీనివాస్. దిండిగల్ శ్రీనివాస్ నల్ల జీవన్ తదితరులు పాల్గొన్నారు..

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో మండలానికి చెందిన లబ్ధిదారులు 58 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, తహసిల్దార్ శేఖర్, కౌన్సిలర్లు కిషోర్, పురుషోత్తం, నాయకులు మొరపు తేజ, రమేష్, జియో, జావిద్, శీను, శ్యామ్ మరియు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మహిళ శక్తి కుట్టు కేంద్రాల పరిశీలన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలంలోని పోరండ్ల, కండ్లపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో మహిళ సంఘాల మహిళ శక్తి కుట్టు కేంద్రాలను అధికారులు మంగళవారం సందర్శించారు. రెండవ దశ జతల తయారీని పరిశీలించడం జరిగింది.రూరల్ అర్బన్ మండలాల్లో 10 మహిళ శక్తి కుట్టు కేంద్రాల ద్వారా జతలు మహిళ సంఘాల వారు కుట్టడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో రెండవ జతల కుట్టు పని వేగవంతం చేయడం,నిర్దేశించిన గడువు లోగా దుస్తులు అందేలా చూడాలని సభ్యులకు తెలియజేశారు ఎపియం వి.గంగాధర్,సిసి బి.రవీందర్, వి.ఓ.ఏ లు రమ,అధ్యక్షురాళ్ళు సత్తవ్వ, పద్మ లావణ్య, రాజ్య లక్ష్మి, బాగ్యలక్ష్మి,పలువురు సభ్యులు ఉన్నారు.

# పదవులు లేకున్నా ప్రజల్లో ఉండాలి

**- పదవిలో ఉన్నప్పుడు చేసిన పనులతోనే ప్రజల్లో గుర్తింపు. ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాదరావు**

**- పదవి ఉందని అహంకారం చూపిస్తే ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్తారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య జూలపల్లి**

పదవిలో ఉన్నప్పుడు చేసిన పనులతోనే ప్రజల్లో ప్రజాప్రతినిధులకు గుర్తింపు వస్తుందని ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు,పదవి ఉందని అహంకారం చూపిస్తే ప్రజలు ఓట్లతో బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన జరిగిన చివరి సర్వసభ్య సమావేశం జరగగా ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలో చదవి వినిపించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగాహాజరైన ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు ఎమ్మెల్యే రమణారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీగా ఎన్నికైన తాను పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నానని ఎంపీటీసీలు పదవి విరమణ చేసిన కూడా మీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే



విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన అనంతరం ప్రజల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో బ్రహ్మరథం పడతారని లేకుంటే ఓటుతో బుద్ధి చెప్పు ఇంటికే పరిమితం చేస్తారని ప్రజలు చాలా చైతన్యవంతమయ్యారని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలందరూ అహంకారంతో విర్రవీగిన కేసీఆర్ ప్రభుత్వానికి చరమగీతం పాడారని ఎమ్మెల్యే రమణారావు అన్నారు. సర్వసభ్య సమావేశం అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి పద్మజ, అధికారులు ఎంపీటీసీ సభ్యులకు వీడ్కోలు సన్మానం ఏర్పాటు చేయగా ఎమ్మెల్సీ భాను ప్రసాదరావు,ఎమ్మెల్యే విజయ రమణారావు వేరువేరుగా పాలకవర్గ సభ్యులను పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు బొద్దుల లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యులు మోగురం రమేష్,దండే వెంకటేశ్వర్లు,తమ్మడవేన మల్లేశం,కత్తెర్ల శ్రీనివాస్, అమరగాని మమత,గొట్టిముక్కుల రజని,మారుపాక శ్రీలత, పల్లె స్వరూప, కోఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,తహసిల్దార్ బషీరుద్దీన్,ఆయా శాఖల మండల అధికారులు,సన్మాన కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి,మాజీ సర్పంచులు దారబోయిన నరసింహం,మహంకాళి తిరుపతి,కుంటూరి రాజయ్య,బిఆర్ఎస్ నాయకులు కూసుకుంట్ల రామ్ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుడు అలేటి సంపత్ కు ఘన సన్మానం

**సూర్య - సుల్తానాబాద్**



హైదరాబాద్ లోని ఆలే నరేంద్ర స్టేడియంలో ఇటీవల నిర్వహించిన టగ్ ఆఫ్ వార్ రాష్ట్రస్థాయి బాలబాలికల ఎంపిక పోటీలలో పెద్దపల్లి జిల్లా నుండి జాతీయస్థాయికి పలువురు క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నందున టగ్ ఆఫ్ వార్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి, సీనియర్ క్రీడాకారుడు ఆలేటి సంపత్ కుమార్ ను రాష్ట్ర కన్వీనర్ బ్రహ్మానందం ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా టగ్ ఆఫ్ వార్ గౌరవ అధ్యక్షులు జానకిరామ్, కోచ్ భాను ప్రసాద్ లు సంపత్ కుమార్ అభినందించారు.

## ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని నిట్టూరు గ్రామం వద్ద ట్రాక్టర్ ఢీకొని అందుగులపల్లె గ్రామానికి చెందిన ఆరే లక్ష్మి(38) మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆరే సదయ్య లక్ష్మి దంపతులు చొప్పదండిలో బోనాల కార్యక్రమం ముగించుకొని తిరిగి స్వగ్రామం అందుగుల పల్లెకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా అతివేగంతో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొంది. సదయ్య పక్కకు పడడంతో గాయాలు కాగా లక్ష్మి ట్రాక్టర్ టైర్ కింద పడి మృత్యువాత పడింది. మృతురాలి మరిది ఆరే కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

## చెక్కును అందజేస్తున్న దృశ్యం

**- ఆలయాల రాజగోపురం నిర్మాణాలకు విరాళం**

**సూర్య-గోదావరిఖని: 01**



పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఉన్న రాములోరి గుడితో పాటు శివాలయం రాజగోపురం నిర్మాణాలకు గాను ప్రవాస భారతీయుడు (ఎన్ఆర్ఐ) పోతరాజుల రాధాకిషన్, ఆయన ధర్మపత్ని అంబికాదేవి, వారి పుత్రుడు చక్రధర్ రూ.10 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం శ్రీ కోదండ రామాలయం ఆలయ ప్రాంగణంలో ఇట్టి విరాళాన్ని రాధాకిషన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి ముద్దసాని శంకరయ్య కు అందజేశారు. ఉమ్మడి రామగుండం మండలం కుక్కలగూడూరు గ్రామానికి చెందిన రాధాకిషన్ వృత్తిరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు. దేవాలయాల అభివృద్ధికి తన వంతు బాధ్యతగా ఇట్టి విరాళాన్ని అందచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదనాచార్యులు, అర్చకులు శశిధరాచార్యులు, చంద్రశేఖర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ క్విజ్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల జీ.ఎం. కార్యాలయాల ఉద్యోగులకు గత నెల 8వ తేదీన పర్యావరణ పరిరక్షణ అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీల విజేతలకు మంగళవారం జి.ఎం. కార్యాలయ ప్రాంగణంలో బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఏపీఏ జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. తదుపరి ప్లాస్టిక్ బ్యాగుల వాడకం తగ్గించాలన్న ఉద్దేశ్యంతో అవగాహన కల్పించడం కోసం కొంత మంది ఉద్యోగులకు జూట్ బ్యాగులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామ చంద్రరెడ్డి, ఐఎన్టియూసి ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్.వెంకటరమణ, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి తోపాటు వివిధ విభాగధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాల ఎంపికలో ఊషన్నపల్లి విద్యార్థిని ప్రతిభ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పరిధిలోగల ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని పెంతల అభిజ్ఞ క్రీడా పాఠశాల ప్రవేశం కోసం జిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ తెలిపారు.మండల స్థాయిలో నిర్వహించిన పోటీలో ఊషన్న పల్లి ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని పెంతల అభిజ్ఞ క్రీడా పాఠశాల ప్రవేశం కోసం మండల స్థాయిలో నిర్వహించిన పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయికి ఎంపికై ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు సురేష్ వివరించారు. ఈనెల 7న నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో ప్రతిజ్ఞ పాల్గొనను న్నట్లు ఆయన తెలిపారు. ఊషన్నపల్లి గ్రామానికి చెందిన పెంతల రమేష్-మానసల కూతురు అభిజ్ఞ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అభిజ్ఞను ప్రధానోపాధ్యాయుడు సురేష్ తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పిల్లలు చదువుతోపాటు ఆటపాటల్లో రాణిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలని కోరారు.



## కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య- పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద విరసం ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా కరపత్రాలు ఆవిష్క రించారు. విరసం ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా సదస్సు నుజులై 4 2024 సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో జరిగే సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మికు, కర్షక, విద్యార్థి, యువజన, మహిళాలు పాల్గొని విజయవంతం చేయాలనీ విరసం నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి , పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, శ్రీపతి రాజగోపాల్ , పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, నారా వినోద్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈ సి మెంబెర్ సత్యనారాయణ,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెంబెర్,బండారి రాజలింగం , రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్, గాండ్ల మల్లేశం, తెలంగాణ రైతు కూలి పోరాట సమితి, పెద్దపల్లి జిల్లా కన్వీనర్, వెల్తురు సదానందం, ప్రజా సంఘాల నాయకులు, పులిపాక రవీందర్, ప్రజా సంఘాల నాయకులు,భూపెల్లి సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు దస్తగిరి లు ఉన్నారు.

## భూ సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలి
## - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం, వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ సంబంధించిన భూ సర్వే ప్రక్రియ వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం భూ సర్వేపై మండల సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారం కోసం సరిహద్దు సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్టీపీసీ భూ సేకరణ నిమిత్తం సదరు భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియజేస్తూ ఎంజాయ్మెంట్ సర్వే రైతుల వారీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో భూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాల లో సింగరేణి సోలార్ లైట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి సింగరేణి సంస్థ ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ కు తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఆర్జీ 1. జిఎం కు సోలార్ లైట్లు కావాలని జిఎంను కోరగా ఆయన మంజూరు చేసినట్లు లావణ్య తెలిపారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో లైట్లు అందజేయడం జరిగిందని గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతామని అన్నారు. కాగా రాత్రి వేళల్లో రైతులతో పాటు ఇబ్బందుల గురవుతున్నారని అలాగే రజకులు నల్లచెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి వచ్చేటప్పుడు చీకటి ఉండటం వల్ల రజకులు ఇబ్బందులకు గురయ్యారని దీన్ని దృష్టిలో పెట్టుకొని సీఎంకు దరఖాస్తు చేసుకోగా ఆయన సోలార్ లైట్లు మంజూరు చేయగా అవి కమాన్ రోడ్డుకు మరి పోచమ్మ టెంపుల్ రోడ్డుకు పెట్టడం జరిగిందని తెలిపారు. తమ గ్రామానికి లైట్లు మంజూరు చేయించిన ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ మరియు ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ఆంజనేయులు ప్రసాద్ కు లావణ్య కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ మారమని మేము ఎవరిని అడగలేదు

## - వారే స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి**



పార్టీలు మారమని మేము ఎవరిని ప్రోత్సహించడం లేదని స్వచ్ఛందంగా వారే పార్టీలో చేరుతున్నారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జగిత్యాలలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీ పైన కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏకవచనముతో సంభోదించడం కేటీఆర్ కు సరికాదని అన్నారు.కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేసినట్లయితే ఎన్నికల్లో మీకు ఓట్లు ఎందుకు తక్కువ వచ్చాయని ప్రశ్నించారు. మీరు ఎన్ని బేరసారాలు చేసి భట్టి విక్రమార్క నాయకత్వములో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను మీ పార్టీలో చేర్చుకున్నరో ప్రజలకు తెలుసన్నారు. 10 సంవత్సరాల పాటు రాజ్యమేలి ఒక రాచరిక పాలన అందించి అన్ని నేనే అనే విధంగా పరిపాలన కొనసాగించిన కేసీఆర్ కి ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 4 గ్యారేంటిలను అమలు చేయడం జరిగింద న్నారు. దానికి కేటీఆర్ ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. మిగిలిన వాటిని కూడా త్వరలోనే అమలు చేస్తామని త్వరలోనే రైతులకు రుణమాఫీ, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలు కూడా అమలు చేసి తీరుతామన్నారు. దేవుడు నోరు ఇచ్చాడు కదా అని ఇష్టానుసారంగా మాట్లాడితే కుదరదన్నారు. దళిత సిఎం, దళితులకు 3 ఎకరాల భూమి, కేజీ టు పీజీ విద్య, రుణమాఫీ వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదో తెలుపాలన్నారు.మీ ప్రభుత్వంలో ఏ మిల్లర్ అయినా కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేసాడా, మీరు ఇచ్చిన హామీలలో ఏవి అమలు చేశారో జగిత్యాల అంబేద్కర్ వద్దకు వచ్చి ప్రమాణం చేసి చెప్పండన్నారు. తెలంగాణ ప్రజలు తలవంచుకునే విధంగా కేటిసిఆర్ కుమార్తె కవిత లిక్కర్ కేసులో జైల్లో ఉన్నారు, కేటీఆర్ కాబోయే సిఎం అని ప్రచారం చేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు ఎక్కడికి పోయారు. గత ప్రభుత్వంలో సీఎంను కలిసే అవకాశం ఎవరికైనా ఉండేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఎవ్వరైనా ముఖ్య మంత్రిని ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు విన్నవించుకొనే స్వేచ్ఛ ఉందన్నారు. ప్రశ్నపత్రం లీకేజి విషయ ంలో కేటీ ఆర్ పిఏ ఉన్నాడని తెలిసినా అతని పైన ఎందుకు విచారణ జరిపిం చలేదు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని చెప్పిన కేసీఆర్ 10 సంవత్స రాల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కాలేశ్వరం ప్రాజెక్టుకు మళ్లించారన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, వారి సతీమణి వారి నాయకత్వంలో ఏర్పాటు చేసిన జాబ్ మేలలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఒక మంత్రి హెూదాలో కొనసాగి కూడా ధర్మపురి కి చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. మీ ప్రభుత్వం హయంలో ఇక్కడి నీళ్ళు సిరిసిల్ల, సిద్ధిపెట, గజ్వేల్ కి తీసుకెళ్తున్నా పట్టించుకోరు, ధర్మపురిలో ఒక ఐటీఐ కళాశాల లేదు, డిగ్రీ కళాశాలలో లేదు, పాలిటెక్నిక్ కళాశాలలో లేదు, ఒక బస్ డిపో లకై ఎలాంటి కృషి చేయలేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, కుంట సుధాకర్, సీపతి సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చిత్ర పటంకు పాలాభిషేకం

**సూర్య - కథలాపూర్**



కలిగోటసూరమ్మ ప్రాజెక్టు పనులకు రూ 80 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిధులు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. మంగళ వారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు అజీమ్ అద్వర్యంలో వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసిన అనంతరం విలేకరలతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలొ ఇచ్చిన మాటకు కట్టుబడి సూరమ్మ ప్రాజెక్టు పనులకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం రైతుల సంక్షేమ కోసమేనని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో చెయ్యని పనిని ఆది శ్రీనివాస్ గెలిచిన ఆరు నెలల్లోనే చేసి తాను పని చేసే ఎమ్మెల్యేనని నిరుపించాడని అన్నారు. సూరమ్మ ప్రాజెక్టు పనులు ప్రారంభం కావడంతో కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాల పరిధిలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వెలిచాల సత్యనారాయణ , రాష్ట్ర ఫిషర్మెన్ కాంగ్రెస్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ , రాష్ట్ర చేనేత రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పులి హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోపిడీ దనుంజయ్ రెడ్డి, తాండ్రియాల మాజీ సర్పంచు గ డి ల గంగా ప్రసాద్, పంబాల శంకర్ పుంద్రా నారాయణరెడ్డి, వర్దినేని లింగరావు, ఊరుమడ్ల కృష్ణమచారి, జవ్వాజి రవీ ,జవ్వాజి చౌదరి, ఆకుల సంతోష్ , అమెట ప్రేమ్ కుమార్, కలికోట సతీష్, మాల్యాల రాము, బజాజ్ మహేష్, మిట్టపల్లి మోహన్ రెడ్డి,కూన శ్రీనివాస్, బోదసు రెడ్డి, దులూరి శ్రీధర్ , మొయినోద్దీన్ , నల్ల రంజిత్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## కళాకారులకు అండగా ఉంటా

### -ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కళలను, కళాకారులను ఆదరిస్తుందని వారికి అండగా ఉండి ప్రభుత్వ పరంగా వృద్ధ కళా కారులకు పెన్షన్లను అందించే దిశగా వెళుతానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటిసారిగా జగిత్యాలకు విచ్చేసిన సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు మంగళవారం శాలువా బొకే తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భూసారపు శ్రీనివాస్ గౌడ్, పాత్రికేయుడు సిరిసిల్ల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీకేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపివో

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని అంగన్వాడీ సెకండ్ సెంటర్ ను ఎంపివో ఎస్ కే అఫ్జల్ మియా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల బరువు, పౌష్టికాహార నిలువ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అక్బర్, అంగన్వాడీ టీచర్ తిరునగరి కరుణ శ్రీ, ఆయా సాత్పాడి విజయ, గర్భిణులు, బాలింతలు ఉన్నారు.

## ఖాళీగాఉన్న 2లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

### -ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్

**సూర్య జగిత్యాల**



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల కలెక్టరేట్ ఎదుట మంగళవారం పార్టీ కార్యకర్తలతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసాలకు గురవుతున్నారని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపించినట్లే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ హామీల నెరవేర్చకుండా మోసం చేస్తుందన్నారు. గ్రూప్-2,గ్రూప్-3 నోటిఫికేషన్లు అదనంగా పోస్టులను పెంచాలని 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని,డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల్లో భాగంగా రేవంత్ రెడ్డి హామీలు ఇచ్చిన 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని విద్యార్థులకు నిరుద్యోగులను నమ్మించి తాను గద్దెనెక్కి విద్యార్థులను నిరుద్యోగులను విస్మరించి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడు. నిరుద్యోగ వ్యతిరేక పాలనకు అంతమొందించి విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని లేని పక్షంలో ఏబీవీపీ ఉద్యమాలకు రూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జగిత్యాల నగర కార్యదర్శి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనువాడ నందు, మాడవేణి సునీల్, జోనల్ ఇన్చార్జ్ ప్రశాంత్ సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగల అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఉమామహేశ్వర రావు

**సూర్య మెట్పల్లి**



పలు చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేసి 8 తులాల బంగారం, 10 తులాల వెండి, నగదు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు డీఎస్పీ ఉమామహేశ్వర రావు మంగళవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలం మేడిపల్లి గ్రామంలో గత నెల 24 వ తేదీన జోగిరి శంకర్ ఇంట్లో దొంగతనం జరుగగా శంకర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీ ఐ నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ ల ఆధ్వర్యంలో దొంగల కోసం గాలింపు చేపట్టగా మంగళవారం గండి హనుమాన్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నిజామాబాద్ జిల్లా మాదాపూర్ కు చెందిన దర్పల్లి సాయిలు, బాసర కు చెందిన కోసీడియా మోహన్ లను అదుపులోకి తీసుకుని విచారించగా తాము ఇబ్రహీంపట్నం మండలం మేడిపల్లి గ్రామంలో దొంగతనం చేసినట్లు, నిజామాబాద్ లో మూడు ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు ఒప్పుకున్నారని వారి వద్ద నుండి ఎనిమిది తులాల బంగారం, 10 తులాల వెండి కడ్డీ లు, నగదు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న సీ ఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై అనిల్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## సిఐకి సన్మానం

**సూర్య మెట్పల్లి**



ఇటీవల మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సిఐ నిరంజన్ రెడ్డి నీ బి ఆర్ ఎస్ నాయకులు లింగంపల్లి సంజీవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజ రాజన్న పటేల్, బర్ల దివాకర్ లు మంగళవారం ఘనంగా సన్మానించారు.

## పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలి

**సూర్య -కోరుట్ల**



పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్ అన్నారు. మంగళవార ఒస్వచ్ఛ సర్వేక్షన్ 2024లో భాగంగా మున్సిపల్ కమిషన ర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు సఫాయి అప్నావో బీమారి బాగావు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కల్లూరు రోడ్డు లోని జిల్లా పరిషత్ బాలిక ల హై స్కూల్ లోవిద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి సఫాయి అప్నా భిమారి భగావో కార్యక్రమంపై అవగాహన కల్పించడం జరిగింది.ఇది జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు కొనసాగుతుంది అన్నారు. దీనిలో భాగంగా పాఠశాలలు , అంగన్వాడి సెంటర్ల యందు పరిశుభ్రతపై దృష్టి సాధించడమే కాకుండా పట్టణ ప్రజలు తీసుకుంటున్న నీటి నాణ్యత పై కూడా శ్రద్ధను వహించాల్సిన అవసరం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమోహన్,హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ కార్యాలయ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లియో క్లబ్ సభ్యునికి మల్టిపుల్ అవార్డు

**సూర్య- కోరుట్ల**



లియో క్లబ్ మల్టిపుల్ 320 ఆధ్వర్యంలో నిర్వహించిన లియో మల్టికాన్ 2024 వేడుకలు హైదరాబాద్ లయన్స్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్ర మంలో 2023-2024 సంవ త్సరంలో ఉత్తమ సేవలు అందించినం దుకు గాను అవార్డు ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డును కోరుట్ల పట్టణానికి చెంది న లియో ఎండి అమేర్ కు లియో మల్టిపుల్ వారు బహుకరించడం జరిగింది. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## - గంజాయి తరలిస్తున్న నిందుతుని అరెస్ట్...! రిమాండ్ కి తరలింపు...!!

## - నిందుతుడి నుండి 14.590 కిలోల గంజాయి సీజ్ -జిల్లా ఎస్పీ : అఖిల్ మహాజన్

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంజాయి నిందితుని వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: ఒడిశా రాష్ట్రానికి చెందిన పుర్టీ బిర్హ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రం లోని నబరంగాపూరు నుండి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి అక్కడి నుండి వేములవాడ, సిరిసిల్ల చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరకు అమ్మడానికి వేములవాడ పట్టణ పరిధిలోని చెక్కపల్లి రోడ్ వైపు నడుచుకుంటూ తేదీ 01.07.2024 రోజున మధ్యాహ్న సమయంలో వస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ పోలీసులు సదరు వ్యక్తిని చెక్కపల్లి రోడ్ లోని పెద్దమ్మ గుడి దాటిన తరువాత పట్టుకోగా అతని వద్ద ఉన్న నిషేదిత 14.590 కిలోల గంజాయిని సీజ్ చేసి,అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్నా, సేవించినా, రవాణా చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సంబంధిత పోలీస్ వారికి,డయల్ 100 కి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.



### జిల్లాలో అక్రమ గంజాయి పై జిల్లా పోలీస్ ఉక్కుపాదం

యువత డ్రగ్స్ భారిన పడి,బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని,గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి, అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతు న్నారని, 2024 సంవత్సరంలో మంగళవారం వరకు జిల్లాలో 41 కేసులలో 99 మందిని అదుపులోకి 34 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో గంజాయి కి అలవాటు పడిన వారిని, వారి తల్లిదండ్రులల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, గంజాయి వలన కలిగే అనర్ధాలపై, ఒకసారి కేసుల పాలైతే జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గంజాయి కి అలవాటు పడి మానుకోలేని స్థితిలో ఉన్నవారి కోసం జిల్లాలో డి-ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు వీరప్రసాద్, శ్రీనివాస్,ఎస్సై అంజయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు

**సూర్య,వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా కట్కం శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా ఆయన మంగళవారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ ఇంచార్జి ఉపాధ్యాయుల చంద్రశేఖర్ శాలువాతో సత్కరించి,స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు.వీరి వెంట బోనాల శివ, తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

**- ఎస్సై శేకర్ రెడ్డి**

**సూర్య ముస్తాబాద్**



రోడ్డు ప్రమాదాల నివారణకై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ముస్తాబాద్ ఎస్సై శేకర్ రెడ్డి స్థానిక నూతన బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ లైసెన్స్ లను కలిగి ఉండాలి.నిబంధనలకు విరుద్ధంగా ఆటోలను నడుపరాదు,ప్రతి ఒక్క డ్రైవర్ యూనిఫాం ధరించాలి.మద్యము సేవించి ఆటోలను నడుపరాదని,డ్రైవర్ పక్కన ఉన్న సీట్లను తొలగించాలని,ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహానాలను నడుపాలని,నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించే డ్రైవర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వాలు పనిచేయాలి...

**- రైతుల నుండి రైతుబంధు అభిప్రాయ సేకరణ అభినందనీయం...**

**-న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు..**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రం లోని సింగిల్ విండో కార్యాలయంలో ప్రత్యేక మహాజన సభఏర్పాటు చేశారు."రైతు బంధు" పథకం పై రైతుల నుండి అభిప్రాయ సేకరించారు. మండల కేంద్రంలో సింగల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మహాజన సభలో న్యాప్స్కాబ్,కేడీ సీ సీ బీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వాలు పని చేయాలని సూచించారు. రైతుల అభిప్రాయాలు సేకరించడం అభినందనీయమని రైతు బంధు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలి. రైతులకు పెట్టుబడి సాయం సమయానుకూలంగా అందించాలి. ఈసారి సమయానికి అందలేదు. పెట్టుబడి సాయం కాబట్టి రైతులు వ్యవసాయ పనులు మొదలు పెట్టె సమయంలోనే అందించాలి.గత ప్రభుత్వం లో సమయానికి అందించడం వల్ల రైతులకు ఊరట కలిగింది.పరిమితి విషయం ప్రభుత్వమే ఆలోచించాలి.రైతుబంధు పథకాన్ని చిత్త శుద్ధితో అమలు చేయాలి.రైతులను చిన్న చూపుతో చూడవద్దు. పెట్టుబడి సాయం పెంచి సకాలం లో అందించాలని రైతులు అధిక సంఖ్యలో తమ అభిప్రాయలు వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు,రమాదేవి సింగల్ విండో వైస్ ఛైర్మన్ రామానుజాగౌడ్, సెస్ డైరెక్టర్ నారాయణ రావు, ఏ ఎం సీ మాజీ చైర్మన్ హన్మంతరెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ లు, రైతులు పాల్గొన్నారు.



## రైతుబంధు పై అభిప్రాయ సేకరణ కంటితుడుపు చర్య...

**-న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు...**

**సూర్య గంభీరావుపేట**

రైతుబంధు పై అభిప్రాయ సేకరణ కంటితుడుపు చర్య అని న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు.గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గత ప్రభుత్వం లో రైతు బంధు రైతు బీమా దేవుడిచ్చిన వరంలా ఉండేదని దానిని కొనసాగించాలని పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పగడ్బందీగా అమలు చేయాలని రైతు పంటను ప్రామాణికంగా చేసుకోవాలని అన్నారు. అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను రైతులను మభ్యపెట్టి కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. వెంటనే రైతుబంధు రైతు బీమా పంట బీమా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాపా గారి వెంకటస్వామి గౌడ్ పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్ నేతలు కోమిరిశెట్టి లక్ష్మణ్ వంగ సురేందర్ రెడ్డి దయాకర్ రావు గంధ్యడపు రాజు చెవుల మల్లేశం యాదవ్ లింగం యాదవ్ హన్మంతారెడ్డి కమ్మరి రాజారాం మోతె రాజిరెడ్డి బాల్యానాయక్ ఎగదండీ స్వామి, ఎడబోయిన రాజు రత్నాకర్ దుబాసి రాజి గౌడుగు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో జడ్పీ చైర్ పర్సన్ అరుణ కుటుంబ సభ్యులు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదం అందజేసి వేదోక్త ఆశీర్వచనం చేశారు.

## భాజపా జిల్లాధ్యక్షులు రామకృష్ణ ను పరామర్శించిన ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయజనతా పార్టీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ను సోమ వారం రాత్రి వేములవాడలోని వారి స్వగృహంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పరామ ర్శించారు.ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో బీఆర్ఎస్ పార్టీ నేతల పూజలు

**సూర్య, వేములవాడ టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణ గౌడ సామాజిక వర్గం అధ్వర్యంలో నిర్వహిస్తున్న బోనాల పండుగను పురస్కరించుకొని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని, బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు,మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి,కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్,మారం కుమార్,నరాల శేఖర్,జోగిని శంకర్,గోలి మహేష్,సిరిగిరి రామచందర్, సీనియర్ నాయకులు కొండ కనుకయ్య,ముద్రకోల వెంకటేశం,నేరెళ్ల శ్రీధర్ గౌడ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గజ్జెల రమేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీధర్ గౌడ్,సుంకపాక రాజు,మైలారం రాము,సందీప్, రాకేష్,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్స్ 2024కు గాను ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల నుంచి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ దరఖాస్తులను ఆహ్వానిస్తుందని జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు.ఈనెల 15వ తేదీ లోపు ఆన్లైన్ లో అప్లికేషన్లను పంపాలని కోరారు.

## మద్యానికి బానిస అయి యువకుని ఆత్మహత్య

**సూర్య తంగళ్లపల్లి**



నేరెళ్ల గ్రామానికి చెందిన పొంతం అజయ్(25)తండ్రి సత్తయ్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని తల్లి విజయ మద్యానికి బానిసై తన చిన్న కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు అని తెలిపింది. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ డి సుధాకర్ తెలిపారు.

# ఈ వంతెన మూడు ఊర్ల మధ్య ప్రధాన కూడలి

## -లోలెవెల్ వంతెన హైలెవెల్ కష్టాలు

## - ప్రతి ఏటా ఇదే తంతు విద్యార్థులకు తప్పని అవస్థలు

## - కల్లూరు వాగుపై నిర్మించిన లోలెవెల్ వంతెన



**సూర్య కోరుట్ల రూరల్**

అది మూడు ఊర్ల మధ్య ప్రధాన కూడలిగా ఉంది. ఐలాపూర్ మీదుగా మెట్పల్లి వెళ్లడానికి, కోరుట్ల పట్టణానికి చేరుకునే వారికి అత్యంత ఉపయోగకరమైనది.. బడి పిల్లలకు, గ్రామస్తులకు దగ్గరి దారిగా ఉన్న కల్లూరు రహదారిలో కల్లూరు వాగుపై నిర్మించిన లోలెవెల్ వంతెన ప్రమాదకరంగా మారి హైలెవెల్ కష్టాలకు కారణమవుతున్నది. వివరాల్లోకి వెళితే, కల్లూరు గ్రామ శివారులోని కల్లూరు వాగుపై లోలెవెల్ వంతెన నిర్మించారు. సర్ఫరాజ్‌పల్లె, పైడిమడుగు, జోగిన్‌పల్లి, అలాగే చిన్నమెట్‌పల్లి తదితర గ్రామాల వారు కోరుట్లకు, మెట్టుపల్లి కి చేరుకోవడానికి కల్లూరు, ఐలపూర్ మీదుగా ప్రయాణిస్తుంటారు. బస్సులు, ఆటోలతో పాటు వందల సంఖ్యల వాహనాలు ఈ వంతెన



మీదుగా ప్రయాణిస్తుంటాయి. అయితే గత సంవత్సరం భారీ వర్షాల వల్ల వంతెన దాదాపు పూర్తిగా శిథిలమైపోయింది. పైపులు తేలి ప్రయాణానికి ప్రమాదకరంగా మారిపోయింది. కల్లూరు గ్రామస్తులు కొంతమేర మట్టిపోసి మరమ్మత్తు చేసినా మళ్లీ వర్షం పడితే యధాస్థితికి చేరుకుని వంతెన పూర్తిగా కొట్టుకుపోయే పరిస్థితి నెలకొన్నది.

### విద్యార్థులకు తప్పని అవస్థలు..

ముఖ్యంగా మోడల్ స్కూల్ లో చదివే విద్యార్థులకు, ఉన్నత విద్య కోసం ఆయా గ్రామాల నుండి కోరుట్లకు చదువు కోసం వచ్చే విద్యార్థులకు ఈ మార్గం ప్రధాన రవాణా మార్గంగా ఉంది. పలు పాఠశాలల బస్సులు, ఆర్టీసీ బస్సులు ఈ మార్గంలోనే విద్యార్థులను వారి విద్యాసంస్థలకు చేర్చుతాయి. మాదాపూర్ మీదుగా వెళితే దూరభారంతో పాటు పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందుల వల్ల ఆలస్యం జరిగే అవకాశం ఉంటుంది. అందుకే విద్యార్థులు, వాహనదారులు ఈ మార్గంలో ప్రయాణించుటకు మొగ్గుచూపుతారు. అయితే ఈ మార్గంలో వాగుపై ప్రయాణ సౌకర్యం కోసం పైపులు వేసి లోలెవెల్ వంతెనను నిర్మించారు. ప్రతియేటా మోస్తరు వర్షానికే వంతెన పై నుండి వాగు ప్రవహిస్తూ ఉన్న క్రమంలో క్రమంగా వంతెన శిథిలమైంది. వర్షం కురిసిన ప్రతిసారి ఆయా గ్రామాల ప్రజలు కోరుట్లకు, చేరుకోవడానికి తప్పనిసరి పరిస్థితులలో మాదాపూర్ మీదుగా ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వెంటనే స్పందించి కల్లూరు వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. అధిక మందికి ఉపయోగకరంగా ఉండే ఈ మార్గంలో నూతన వంతెనను నాణ్యతతో నిర్మిస్తే అది ఆయా గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వారు కోరుతున్నారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో ఆయా పార్టీల నాయకులు, ఎమ్మెల్యే అభ్యర్థులు నిధులు మంజూరు చేయించి వంతెనను నిర్మిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వాలు ఏర్పడిన తర్వాత ఆయా హామీలను మర్చిపోవడం సహజంగా మారింది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి బ్రదర్స్ స్పందించి ఈ వంతెనను నిర్మించి ప్రయాణికుల కష్టాలు గట్టెక్కిస్తారని ఆశిస్తున్నాం.

# పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారం

## - భవిష్యత్తులో స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యం

## - రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## - జడ్పీ చైర్ పర్సన్, జడ్పిటిసి, ఎంపీపీలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం

**04 సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్టీలకతీతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. పదవీ బాధ్యతలు పూర్తి చేసుకున్న జడ్పీ చైర్ పర్సన్, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, జడ్పి కోఆప్షన్ మెంబర్లకు కరీంనగర్ లోని జడ్పీ కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఐదు సంవత్సరాల ప్రజా జీవితంలో నిధులు ఉన్నా లేకున్నా అనేక కష్టాలు వచ్చినా, ప్రజా సమస్యలు పరిష్కరించి ఎంపీపీలు జడ్పిటిసిలు మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. ఎంపీపీలు, జడ్పిటిసిల పదవీకాలం ముగిసినా ప్రజా జీవితంలో మీరు మళ్ళీ ఏదో పదవిలో ఎన్నికై ప్రజలకు సేవలు అందిస్తారని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయ కతీతంగా సహృద్భావ వాతావరణంలో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. మీరంతా భవిష్యత్తులో మరిన్ని పదవులు సాధించే అవకాశం ఉందని చెప్పారు. కొన్ని సమస్యలు పరిష్కారం కానీ ఉన్నా వాటిని మళ్లీ పరిష్కరించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్ జడ్పీ చైర్మన్ గా తన రాజకీయ గురువు జువ్వాడి చొక్కా రావు పని చేశారని, తర్వాత అనేకమంది పనిచేశారని తెలిపారు. పదవీ బాధ్యతలు పూర్తి చేసుకున్న వారందరికీ శు భాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ స్థానిక సంస్థలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని కోరారు. తన భర్త ప్రోత్సాహంతోనే రాజకీయాల్లో ఇంత దూరం వచ్చానని పేర్కొన్నారు. ఐదేళ్ల పదవీకాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ గణపతి, వైస్ చైర్మన్ పేరాల గోపాల్ రావు, జడ్పిటిసిలు ఎంపీపీలు జడ్పి కోఆప్షన్ సభ్యులను మంత్రి ఘనంగా సన్మానించారు. అంతకు ముందుకు జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ హాజరయ్యారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, జడ్పి సీఈవో శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# అత్యాచార యత్నం కేసు నమోదు

## - నూతన చట్టంలో పోక్స్ కేసు నమోదు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఎనిమిది ఏళ్ల బాలికపై ఓ వృద్ధుడు అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన పెద్దపెల్లి జిల్లాలో చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఓ గ్రామంలో ఎనిమిదేళ్ల బాలికపై ఓ వృద్ధుడు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. గ్రామంలోని సామాజిక మరుగుదొడ్ల రూమ్ లోకి తీసుకెళ్లి అత్యాచారయత్నం చేస్తుండగా బాలిక అరవడంతో వృద్ధుడు పారిపోయాడు. జరిగిన విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నూతన చట్టంలో భాగంగా భారతీయ న్యాయ సన్నిహిత చట్టంలో ఫోక్సో కేసు నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

# మురికి నీరు తొలగింపు.. భగీరథ భద్రం

**సూర్య మల్లాపూర్**



సూర్య ఎఫెక్ట్



డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం' అనే శీర్షి కణ నేటి దినపత్రిక సూర్య లో ఆదిారం ప్రచురిం చిన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు. వారి ఆదేశానుసారం మండలంలోని పాతదామరాజ్ పల్లి గ్రామ వడ్డెర కాల నీలో ఎంపిడివొ, మిషన్ భగీరథ అధికారులు డ్రెయినేజీ సంబంధిత మరమ్మత్తు పనులు చేయించారు. డ్రెయినేజీ లో నిల్వ వున్న మురికి నీరు తొలగించి మిషన్ భగీరథ పైపులపై సిమెంట్ కప్పు వేసి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకున్నారు. దోమల నియంత్రణకు బ్లీచింగ్ చేసారు. పారిశుధ్య పనులు నిర్వహిస్తామని ప్రజల క్షేమం కోసం గ్రామస్థాయి అధికారులు విధులు సక్రమంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పాతదామరాజ్ పల్లి వడ్డెర కాలనీ వాసులు సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐదుగురు యువకులపై కేసు నమోదు

## - దుద్దెనపల్లి కి వెళ్లేందుకు సుందరిగిరిలో వెయిట్ చేస్తున్న యువకుడిపై హత్యప్రయత్నం..

## - మద్యం మత్తులో గుర్తుతెలియని వ్యక్తిపై దాడి..

**సూర్య చిగురుమామిడి....**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామములో అంబెద్కర్ చౌరస్థలో సోమవారం రాత్రి సుమారు 11:00గంటల సమయములో మద్యం మత్తులో ఓ ఐదుగురు యువకులు కలిసి, బస్ కోసం ఏదిరి చేస్తున్న గుర్తు తెలియని వ్యక్తిపై దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చిగురుమామిడి ఎస్ఐ బండి రాజేష్ తెలిపారు. పోలీసులు గ్రామస్తుల కథల మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సైదాపూర్ మండలం దుద్దనపల్లి గ్రామానికి చెందిన నీల శ్రీనివాస్ ముదిరాజ్ 40సవత్సరాలు "సోమవారం రాత్రి 11:00 గంటల సమయంలో హైదరాబాదు నుండి వారి స్వగ్రామం సైదాపూర్ మండలం దుద్దెనపల్లికి వెళ్తున్న సమయంలో సుందరగిరి చౌరస్తాలో బస్ కోసం ఎదురుచూస్తున్న నీల శ్రీనివాస్ అనే ప్రయాణికుడి పై సుందరగిరి గ్రామంకు చెందిన ఓ అయిదుగురు యువకులు మద్యం మత్తులో బీరు సీసాలతో దాడికి పాల్పడ్డారు. అక్కడితో ఆగకుండా వారి నుండి తప్పించుకొని ఓ ఆటోలో లిఫ్ట్ ఆడుకోని పారిపోయిన శ్రీనివాస్ ను గ్రామ శివారులో దారి కాచి చంపేందుకు ప్రయత్నించినట్లు వారినుండి తప్పిచుకొని, బాదితుడు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్ వివరించారు.

# రేణుకా ఎల్లమ్మ తల్లి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్యవేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలోని గౌడ సంఘం వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి,బద్ది పోచమ్మ బోనాల మహొత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొని,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలు పాడి,పంటలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ విప్ ను గౌడ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.



# నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తాం

**-రాష్ట్రంలో రావణ పాలన పోయి రాముడి పాలన వచ్చింది - జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్**

సూర్య రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ల బాధితులకు న్యాయం చేస్తామని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన ఆయన,జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్ లతో కలిసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాంచందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పదేళ్ల అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్న ఆయన,రాష్ట్రంలో ఇప్పుడు రావణ పాలన పోయి రాముడి పాలన వచ్చిందని అన్నారు. సిరిసిల్లలో జరిగిన నేరెళ్ల ఘటన దేశవ్యాప్తంగా చరిత్ర సృష్టించిన ఘట్టమని, గత ప్రభుత్వంలో వార్ వన్ సైడ్ ఉండడం వల్ల బాధితులకు న్యాయం జరగలేదని మండిపడ్డారు. నేరెళ్ల ఘటనలో చాలా మంది దళితులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ప్రభుత్వ హయాంలో అందరికీ న్యాయం చేస్తామని వెల్లడించారు. నేరెళ్ల ఘటన ఆల్రెడీ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో ఉందని, వారికి ఏ విధంగా



న్యాయం జరగాలన్నది ఆలోచిస్తున్నామని వెల్లడించారు. నిష్పక్షపాత విచారణ మరోసారి నిర్వహించాలని కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేస్తామన్నారు. నేరెళ్ల ఘటనలో పాత్ర ఉన్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి తనవంతు కృషి చేస్తానని, నేరెళ్ల బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయన జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఎస్సీలకు రావాల్సిన హక్కులు వారికి అందుతున్నాయా లేదా పరిశీలించి సకాలంలో అందించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ ల్యాండ్స్ పట్టాలు అందించే అవకాశంపై రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి తగిన ఆదేశాలు జారీ చేశామని, విదేశీ విద్య పథకం, గురుకుల పాఠశాలలో ఎస్సీ విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాల, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పై రివ్యూ చేసామని తెలిపారు. ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులో సకాలంలో పరిష్కరించాలని,అట్రాసిటీ కేసుల పరిహారం సకాలంలో అందించాలన్నారు. పార్లమెంట్ 2018 లో 18 ఏ సేక్షన్ కింద ఎస్సీలు అందించిన ఫిర్యాదులకు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి సంబంధిత నేరస్తులను అరెస్టు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అన్యాయం జరిగిన నిమ్న వర్గాల ప్రజలకు అండగా ఎస్సీ కమిషన్ ఉంటుందని, దీనిని ప్రజలంతా గమనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సంచాలకులు సునీల్ కుమార్ బాబు, రిసర్చ్ అధికారి డి. వరప్రసాద్, అదనపు ఎస్పీ చెంద్రయ్య, ఈ డీఎస్సీ కార్పొరేషన్ సభ్యులు వినోద్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, తహసీల్దార్లు జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమ యోజన బాండ్ అందజేత

సూర్య బోయినపల్లి



బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తిరుపతి కే డి సి సి బ్యాంకులో ఖాతా దారులుగా ఉండి పీఎంజేజేబివై ఇన్సూరెన్స్ తీసుకోగా ఆయన మృతి చెందడంతో కేడీసీసీ ఏజీఎం నాగరాజు నామిని అయిన పెరుమండ్ల నారాయణకు రెండు లక్షల రూపాయల బాండును అందజేశారు. ఈ సందర్భంగా ఏజిఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఖాతాదారులు తప్పనిసరిగా పీఎం జే జేబి వై ఇన్సూరెన్స్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అమితా రాణి సిబ్బంది ఉన్నారు.



# పదవులు శాశ్వతం కాదు.. ప్రజాసేవే శాశ్వతం

**-ఎంపీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ లకు వీడ్కోలు సమావేశం..**

**- న్యాప్స్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**

సూర్య గంభీరావుపేట

పదవులు శాశ్వతం కాదు ప్రజాసేవే శాశ్వతమని న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు అన్నారు. గంభీరావుపేట మండల పరిషత్ సమావేశం మందిరంలో మంగళవారం రోజున ప్రజాప్రతినిధులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అన్ని గ్రామపంచాయతీల్లో అభివృద్ధి కృషి చేసినట్లు తెలిపారు. ఈ ఐదేళ్ల కాలంలో గ్రామాల్లో తాము చేపట్టిన పనులను కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు గుర్తు చేసుకున్నారు.ప్రజాప్రతినిధులకు ఇదే చివరి సమావేశం కావడంతో ఎంపీపీ జెడ్పిటిసి వైస్ ఎంపీపీ ఎంపీటీసీ సభ్యులను కొండూరు రవీందర్ రావు అధికారులు నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగా కరుణ- సురేందర్ రెడ్డి, జెడ్పిటిసి కొమిరిశెట్టి విజయ -లక్ష్మణ్ వైస్ ఎంపీపీ దోసల లత- రాజు సెస్ డైరెక్టర్ గౌరీ నేని నారాయణరావు ఎంపీడీవో రాజేందర్ ఈవో పిఆర్డి రాజశేఖర్ వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

**- కొలనూర్ ప్యాక్స్ ప్రహరీ గోడను ప్రారంభించిన జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ**

సూర్య కోనరావుపేట



సహకార సంఘాలు రైతుల ఆర్థికాభివృద్ధి కి కృషి చేయాలని జడ్పీ ఛైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. కోనరావుపేట మండలం కొలనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కు రూ. 15 లక్షలతో నిర్మించిన ప్రహరీగోడను మంగళవారం ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు తో కలిసి ఆమె ప్రారంభించారు. అంతకుముందు రామన్నపేటలో రూ.50 లక్షలతో నిర్మించిన విలేజ్ కమ్యూనిటీహాల్, వివిధ సంఘాల ప్రహరీగోడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సహకార సంఘం పరిధిలోని రైతులకు రుణాలను అందించి వారి ఆర్థికాబివృద్ధికి కృషి చేయాలని అన్నారు.కోనరావుపేట మండలంలో ఇప్పటి వరకు రూ.4కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. మండలాన్ని ఐదేళ్ల కాలంలో అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చంద్రయ్య గౌడ్,ఎంపిటిసి ఇస్తారీ ప్రవీణ్,కోనరావుపేట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,కొలనూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కాశవేని మహేష్ యాదవ్, డైరెక్టర్లు పొట్లపల్లి సత్యనారాయణ రావు,కాసరపు శ్రీనివాస్ గౌడ్, ఇప్ప రాములు, జలగం సాయి కిరణ్,దేవయ్య నాయకులు రాఘవరెడ్డి,సతీష్ గౌడ్,అరవింద్ రావు,బుర్ర పవన్ ,బాబు,సురేష్, బ్యాంక్ మేనేజర్ పవన్, సీఈఓ గాజుల రాజేశం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నీట్ “ అవకతవకలపై బీజేపీ మౌనం ఎందుకు...!

**- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం...**

సూర్య గంభీరావుపేట



ఎంబిబిఎస్ సహా పలు వైద్య కోర్సులు అడ్మిషన్ల కోసం నిర్వహించే “నీట్ “యూజీ 2024 లో అవకతవకలు జరగాయన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దోసల చంద్రం ప్రశ్నించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరీక్ష పత్రాల లీకేజీకి బిజెపి పాలిత రాష్టాలు కేంద్రంగా నిలిచాయని ఎద్దేవ చేశారు. నీట్ పరీక్ష రాసిన లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని మండిపడ్డారు.నీట్ లో జరిగిన అక్రమాలకు కారణంఎవరో గుర్తించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఓవైపు దేశంలో పెరుగుతున్న నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నిరుద్యోగం అత్యాచారాలు బిజెపి పాలిత రాష్ట్రాల్లో సామాజిక వివక్షలు కొనసాగుతూ ఉంటే ఢిల్లీలో పెద్దలు మౌనం వహిస్తూ చోద్యం చూస్తున్నారని పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల బాగుకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్**

సూర్య, హుజురాబాద్:

సమాజంలోని పేదలకు, మధ్య తరగతి వాసుల పిల్లలు చదువుకునే ప్రభుత్వ విద్యాసంస్థల బాగుకై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల స్థితిగతులు, ఇబ్బందులు, పరిస్థితులను వారు విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు ను కొన్ని పాఠశాలల్లో వండడం లేదని, వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని కోడిగుడ్డును అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలని, కొన్ని పాఠశాల భవనాలు శిలావస్థకు చేరుకున్నాయని, వాటికి నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని, పాఠశాలలో అటెండర్, పీటీ టిచర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రభుత్వం చేపట్టిన మన ఊరు.... మన బడి.... పథకం ద్వారా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, మండల అధ్యక్ష కార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, జూపాక శివమణి, రాపల్లి రోహిత్, సందీప్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీడీవో కి వినతిపత్రం అందజేత

**- గృహ జ్యోతి పథకం పేదలందరికీ వర్తింపజేయాలి.**

**- సిపిఎం పార్టీ శాఖ డిమాండ్. .**

బోయినపల్లి.



నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గృహ జ్యోతి పథకంలో భాగంగా ప్రతి పేదవాడికి 200 యూనిట్లు విద్యుత్ వరకు అమలు చేయాలని బోయినపల్లి మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 8 నెలలు పూర్తి కావస్తున్న మీరు ఇచ్చిన గృహ జ్యోతి పథకం గ్రామాల్లో పేదవారికి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. కావున మండల స్థాయిలో గ్రామాల వారిగా అర్హులైన ప్రతి పేదవాడికి గృహజ్యోతి పథకం అమలు చేయాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ పక్షాన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, ఆవుల మల్లయ్య, బొడ్డు రాజలింగం, కుడుకల మల్లయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

# డిలక్స్ బస్ ప్రయాణీకులకు లక్కీడీప్ డ్రా ద్వారా బహుమతులు

**- వేములవాడ డిపో మేనేజర్ : చేరాల మురళీకృష్ణ**

సూర్య, వేములవాడ టౌన్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వేములవాడ డిపో నుండి జేబీఎస్ కు నడిచే డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణీకులందరికీ మంగళవారం నుండి డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు కు లక్కీ డ్రా ద్వారా బహుమతులను అందించాలని నిర్ణయించడం జరిగిందని వేములవాడ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ప్రయాణీకులు తాము ప్రయాణించిన టికెట్ వెనక తమ పేరు, సెల్ నెంబర్ రాసి బస్సుల్లో డ్రైవర్ వెనకాల ఏర్పాటు చేసిన “లక్కీ డీప్ డ్రా” బాక్స్ లో తమ టికెట్లు వేయాలని, ఇట్టి లక్కీ డీప్ డ్రా బాక్స్ లను ప్రతీ 15 రోజులకు ఒకసారి తీసి డ్రా ద్వారా విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించాలని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వి.సి.సజ్జనార్ ఆదేశాల మేరకు ప్రతీనెల ఒకటో తారీఖు, 16వ తారీఖున ఇట్టి లక్కీ డీప్ డ్రా బాక్సులను తెరచి,బహుమతులను అందజేయడం జరుగుతుందని,ఈ సదావకాశాన్ని మహిళా ప్రయాణీకులు వినియోగించుకొని, సురక్షిత ప్రయాణాన్ని కొనసాగించి, తమ గమ్య స్థానాలకు సురక్షితంగా చేరాలని కోరుతూ వేములవాడ డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ వెల్లడించారు.

# రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

## -13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాలి -వర్షాకాలంలో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి

## -అన్ని ఏరియాల జీఎంలకు సింగరేణి సీఎండీ ఎన్. బలరాం దిశానిర్దేశం

**సూర్య, సెంటినరీ కాలనీ 06:**
ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా ఈ వర్షాకాలంలోనూ ఉత్పత్తికి విఘాతం కలగకుండా రోజుకు 2 లక్ష్యల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఏరియా జీఎంలను కోరారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో ఉత్పత్తిపై , నూతన ప్రాజెక్టులు, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు, ఇతర కంటిన్యూయస్ మైనర్ల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి నష్టం వాటిల్లకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్టపరచుకోవాలని, క్వారీల్లో నిలిచిన వర్షం నీటిని పంపింగ్ చేయాలని, ఏదైనా షిఫ్ట్‌లో వర్షం వల్ల ఉత్పత్తికి నష్టం కలిగితే మరుసటి షిఫ్ట్‌లో



భర్తీ చేయాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలను, ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఏజెన్సీల నియామకం వంటివి పూర్తి చేశామని, ఏరియా యాజమాన్యాలు మరింత శ్రద్ధ వహిస్తూ లక్ష్యాల మేర బొగ్గు ఉత్పత్తి,బొగ్గు కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, దీనిలో మరో 5 ఏళ్లలో మొత్తం 10 గనులు ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందని, దీనికోసం సన్నాహాలు ముమ్మరం చేయాలన్నారు. ఈ ఏడాది మరో మూడు నెలల్లో ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ గనులకు సంబంధించిన మిగిలిన అనుమతులు, ఏర్పాట్లను కాలక్రమ పట్టిక ద్వారా పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులందరూ తమకు కేటాయించిన 8 గంటల పూర్తి సమయం పనిచేసే విధంగా వారిని చైతన్య పరచాలని అధికారులు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్.వి.కె. శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి . వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం (సిపిపి) రవికుమార్, ఇంకా కార్పొరేట్ ఏరియా జీఎంలు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విధుల దుర్వినియోగం చేసిన టీబీజీకేఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి పై ఫిర్యాదు

## - మస్టర్ పడి కోర్టు విచారణకు హాజరవుతున్న మిర్యాల రాజిరెడ్డి - ప్రెస్ మీట్ లోనూ మస్టర్ పడి హాజరు

## - లీవ్ పెట్టకుండా అనేక సార్లు సొంత పనులకు - నిబంధనలు పాటించని రాజిరెడ్డిపై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**
టీబీజేకేఎస్ అధ్యక్షునిగా ఇటీవల ప్రకటించుకున్న మిర్యాల రాజిరెడ్డి విధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలని రత్నాపూర్ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్ సోమవారం సాయంత్రం సింగరేణి సీ అండ్ ఎండీ బాలరామ్ నాయక్ కు ఫిర్యాదు చేశారు. సింగరేణి నిబంధనలను అతిక్రమించి ఎలాంటి లేవు పెట్టకుండా మస్టర్ పడి సొంత పనులకు వెళ్తున్నాడని, ఇలా అనేక సార్లు వెళుతూ సింగరేణికి నష్టం కలిగించాడని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపాడు. అందుకు కొన్ని ఆధారాలను ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఆ వివరాలను వెల్లడిస్తూ గోదావరిఖని ఒకటో టౌన్ ఠానాలో 2018లో క్రైం నంబర్ 625 ద్వారా రాజిరెడ్డితో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదయిందని తెలిపారు. ఆ కేసుకు సంబంధించి సీసీ నంబర్ 166 ద్వారా 2019 నుండి గోదావరిఖని కోర్టులో విచారణ సాగుతున్నది. అట్టి విచారణ నిమిత్తం మిర్యాల రాజిరెడ్డి 21-102021, 12-11-2021, 31-01-2023, 15-03-2023, 10-05-2023, 28-06-2023, 11-08-2023, 27-12-2023, 22-01-2024, 18-03-2024, 13-05-2024, 14-05-2024, 20-06-2024 తేదీలలో 13 సార్లు మస్టర్ పడి వచ్చి కోర్టు విచారణకు హాజర య్యాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. దాంతో పాటు 19-06-2024 రోజున గోదావరిఖనిలో



నిర్వహించిన విలేఖరుల సమావేశంలో సైతం మస్టర్ పడి విధులకు విస్మరించి నిబంధనలకు విరుద్ధంగా పాల్గొన్నాడని తెలిపారు. అంతే కాకుండా ఆయన బయోమెట్రిక్ కు సంబంధం లేకుండా రిజిస్టర్ లో సంతకం పెడుతుండటం మూలంగా మూడు, నాలుగు రోజులు విధులకు గైర్హాజరైనా లీవు పెట్టకుండా వచ్చిన తర్వాత సంతకాలు పెట్టుకుంటూ సింగరేణికి తీవ్ర నష్టం చేస్తున్నట్లు పేర్కొన్నాడు. సింగరేణి స్టాండింగ్ ఆర్డర్స్ పాటిం చకుండా నిబంధనలకు విరుద్ధంగా మస్టర్ పడి విధులను దుర్వినియోగం చేస్తూ సింగరేణికి నష్టం చేస్తున్న రాజిరెడ్డిని పై ఆధారాలన్నింటిని పరిశీ లించి క్రమశిక్షణా చర్యలు చేపట్టాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి

## -అంకిత భావంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

## - కోనరావుపేట మండల సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోనరావుపేట**
ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు,సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అనంతరం ఎంపీటీసీల పదవీకాలం ముగిస్తున్న సందర్భంగా ఎంపీటీసీ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ...పదవి ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో అన్ని శాఖల కు సంబంధించిన నివేదికలు ఉండాలని నివేదికలు సమర్పించని అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. మళ్ళీ వచ్చే సర్వసభ్య సమావేశానికి నివేదికలు క్లుప్తంగా అందించాలని అధికారులను ఆదేశించారు. గత ఐదేళ్ల కాలంలో ఎంపీటీసీలు తమ గ్రామాల్లో చేయాలన్న పనులు చేయకుండా మిగిలిపోయి



ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పనులను పూర్తి చేసి మీ కలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. పదవీకాలం ముగిస్తున్న సందర్భంగా ఎంపిటిసి సభ్యులందరిని శాలువాతో సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### కొన్ని చట్టాల్లో మార్పులు తీసుకురావాలి

**ఎంపీపీ చంద్రయ్య గౌడ్**

ప్రభుత్వం ఎంపీటీసీల వ్యవస్థ లో భాగంగా కొన్ని చట్టాల్లో మార్పులు తీసుకురావాలని ఎంపీపీ చంద్రయ్య గౌడ్ ప్రభుత్వ విప్ ను కోరారు. ఎంపీటీసీలకు సరైన నిధులు లేక గ్రామాల్లో పనులు చేయలేక అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రభుత్వం అంశాలపై, చట్టాలపై చర్చించి మార్పు తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీటీసీలకు కొన్ని అధికారాలు ఇవ్వాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు పార్టీలకతీతంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు తమ గ్రామాల్లోని సమస్యలను అధికారుల ముందు ఉంచారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు సమాధానం ఇచ్చారు. పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా ధర్మారం,కొలనూరు పలు గ్రామాల్లో జీపి భవన నిర్మాణ పనులు చేపట్టలేదని, అధికారులు దీనిపై దృష్టి సారించి గ్రామపంచాయతీ భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుమలత, ఎంపీడీవో శశికళ, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు చివరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**సూర్య కొడిమ్యాల**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం చివరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి మెన్నేని స్వర్ణలత అధ్యక్షతన జరుగనుంది. ఎంపిపి, ఎంపీటీసీల పదవీ కాలం నేటి తొ ముగుస్తుంది. ఇప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశాలు లేవు ప్రత్యేక అధికారుల పాలన తప్పనిసరి అవుతుంది అని రాజకీయ విశ్లేషకులు, మెదావులు చర్చించుకుంటున్నారు. గ్రామ పంచాయితి పాలక వర్గం సభ్యులు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల పదవి కాలం ఫిబ్రవరి 2, తొ ముగిసింది దాన్ని పొడగించకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగించింది. జులై 3న మండల జులై 4న జిల్లా, పరిషత్ సభ్యుల, ఎంపిపి ల, పదవి కాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో వారిని కొనసాగిస్తారా..? లేక ప్రత్యేక అధికారులకు భాధ్యతలు అప్పగిస్తారా..? అనే విషయం పై క్షేత్రస్థాయిలో అన్ని పార్టీల నాయకులలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ప్రాదేశిక%శీ%లోనూ ప్రత్యేక అధికారుల పాలన తప్పదనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇక ఇప్పట్లో ఎన్నికలు జరిగే అవకాశం లేదని రాజకీయ నాయకులలొ చర్చ జరుగుతోంది. ఒక పక్క గ్రామాలలో గ్రామ పంచాయతీ పాలక వర్గాలు లేక ఇప్పటికే ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఈ రోజు తొ ఎంపిపి తొ పాటు ఎంపిటిసి ల పదవి కాలం అయిపోవడం తొ ప్రజలు వారి సమస్యలను తీర్చేది ఎవరు ఎవరి దగ్గరికి వెళ్ళాలని ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో బీసీల జనాభ లెక్కలు తేల్చిన తరువాత బీసీలకు రిజర్వేషన్లు పెంచాలనే ఉద్దేశం తొ ఉంది. దీంతో ఇప్పట్లో స్తానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం లేదని రాజకీయ నాయకులు ప్రజలు చర్చించుకుంటున్నారు.నవంబర్, డిసెంబర్ తరువాత ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నదని రాజకీయ నాయకులు ప్రజలు మెదావులు చర్చించుకుంటున్నారు. ఈ లోపు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేసే అవకాశం ఉంటుంది అని చర్చ జరుగుతోంది. ఇప్పటి నుండే వివిధ రాజకీయ పార్టీలు, నాయకులు,బలోపేతం కావాలని ఆలోచన తొ ముందుకు వెళ్తున్నారు.

# అభిజ్ఞను అభినందించిన స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సునీత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదువు తున్న విద్యార్థిని పెంతల అభిజ్ఞ క్రీడా పాఠశాల ప్రవేశం కోసం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలో



అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక యింది.మంగళవారం ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య స్థానిక స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం సునీత చేతుల మీదుగా విద్యార్థినికి ఇంగ్లిష్, తెలుగు డిక్షనరీని బహుకరించి, అభినందనలు తెలియజేశారు.రాష్ట్రస్థాయిలో కూడా విద్యార్థిని అత్యంత ప్రతిభ కనబరి చాలని, కాంప్లెక్స్ హెచ్ఎం సునీత, పాఠశాల హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, అమృత సురేష్, పాఠశాల కమిటీ చైర్మన్ లు ఆకాంక్షించారు. ఎస్సీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి ఊషన్నపల్లి పాఠశాలకు బదిలీ అయిన ఈర్ల సమ్మయ్య మంగళవారం పాఠశాలలోని పిల్లలకు అరటిపళ్ళు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి పాఠశాలలో గురుకుల, నవోదయ, సైనిక్ స్కూల్ ప్రవేశం కోసం ప్రత్యేకంగా శిక్షణనిస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలలకు పంపించే పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉషన్నపల్లి పాఠశాలలో చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. పెంతాల అభిజ్ఞ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎన్నికవడం పట్ల మండల విద్యాశాఖాధికారి టి. సురేందర్ కుమార్, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం నరెడ్ల సునీత, పాఠశాల హెచ్ఎం ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయుడు అమృత సురేష్, పీడీ కుమారస్వామి, విద్యా కమిటీ చైర్మన్, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభిజ్ఞకు అభినందనలు తెలియజేశారు.

# ఐదేళ్లలో అభివృద్ధి పరుగులు.

**- ఆదర్శ మండలంగా కాల్వ శ్రీరాంపూర్ - ప్రజలతో మమేకమై.. సమస్యల పరిష్కారం.**

**- నిరంతరం ప్రజాసేవలో తరించి..- ఎంపీపీగా తనదైన ముద్ర వేసిన సంపత్. - నేటితో ముగియనున్న పదవీకాలం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 01.**

గడిచిన ఐదేళ్లలో మారుమూల మండలమైన కాల్వ శ్రీరాంపూర్ ను అభివృద్ధిలో పరుగులు పెట్టించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. నాటికల్లోల పరిస్థితులలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న శ్రీరాంపూర్ మండలం అన్ని రంగాల్లో ప్రగతి దిశగా పయనించింది. నేడు ఆదర్శ మండలంగా నిలిచింది. అనుకోకుండా వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకున్న మండల పరిషత్ అధ్యక్షుడు నూనేటి సంపత్ యాదవ్ అభివృద్ధి కార్యక్రమాల్లో, ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన ముద్రవేశారు. నేటితో ఎంపీపీ ఐదేళ్ల పదవి కాలం పూర్తి కానున్న సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**నిరంతరం ప్రజల మధ్యనే...**

ఐదేళ్ల పదవి కాలంలో ఎంపీపీ నూనేటి సంపత్ నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ సేవలందించారు. గత స్థానిక సంస్థలు ఎన్నికల్లో మంగపేట ఎంపీటీసీగా గెలిచిన ఆయన అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో అనుకోకుండానే ఎంపీపీ పీఠాన్ని అధిష్టించారు. ఐదేళ్ల పదవీకాలంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగారు. మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో విజయవంతమయ్యారు.

**గ్రామ గ్రామాన ప్రభుత్వ ఫలాలు...**

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి ఫలాలను మండలంలోని ప్రతి గ్రామానికి చేరవేశారు. ఐదేళ్ల కాలంలో గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 10 కోట్ల నిధులతో సిసి రోడ్లు, అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టారు. తారుపల్లి, మీర్జంపేట్, మల్యాల, అంకంపల్లి, ఆశన్నపల్లి, మడిపల్లి కాలనీలతో పాటు గ్రామ గ్రామాన స్మశాన వాటికలు, సేగ్రిగేషన్ షెడ్లు, పల్లె ప్రకృతి వనాల నిర్మాణం చేపట్టారు. పరిసరాలు పరిశుభ్రత పై ప్రజలకు తరచు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రజలకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయించారు.

**నాలుగు గ్రామాలకు అవార్డులు...**

గత ఐదేళ్ల కాలంలో కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని నాలుగు గ్రామాలు అభివృద్ధి ప్రగతి విషయంలో అవార్డులను దక్కించుకున్నాయి. మండలంలోని లక్ష్మీపురం, కిష్టంపేట, గంగారం, శ్రీరాంపూర్ గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి ఉత్తమ గ్రామ పంచాయతీలుగా అవార్డులు ప్రధానం చేశారు. గ్రామాలకు అవార్డులు రావడానికి ఆయన ఎంతో ముఖ్య భూమిక పోషించారు.

**వార్డ్ మెంబర్ నుంచి ఎంపీపీ వరకు...**

మారుమూల మంగపేట గ్రామానికి చెందిన నూనెటి సంపత్ యాదవ్ గ్రామంలో తొలిసారిగా 2002 లో వార్డు మెంబర్ గా గెలుపొందారు. ఆ తరువాత 2007 నుంచి 2012 వరకు కునారం సింగిల్ విండో డైరెక్టర్ గా కొనసాగారు. 2019లో మంగపేట ఎంపీటీసీగా గెలిచిన సంపత్ అనూహ్య పరిస్థితుల మధ్య అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఐదేళ్లపాటు ఆదర్శ రాజకీయ నేతగా మండల ప్రజల మన్ననలు పొందారు. ప్రజా దక్షకుడిగా నిస్వార్థ సేవలు అందిస్తూ ప్రజల సమస్యలు తీరుస్తూ ముందుకు సాగారు.



**పదవి లేకున్నా.. ప్రజల మధ్యలోనే ఉంటా..**

**- ఎంపీపీ నూనేటి సంపత్.**



తనకు ఎలాంటి పదవి లేకపోయినా ప్రజల మధ్యనే ఉంటా. ప్రజా సమస్యలను తీర్చడంలో ముందుంటాను. నిస్వార్థంగా సేవనలందించేందుకు కృషి చేస్తా. తనకు ఎంపీటీసీ టికెట్ ఇవ్వడమే కాకుండా ఎంపీపీగా ఎంపిక చేసి ప్రోత్సహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ లకు రుణపడి ఉంటా. ఐదేళ్ల కాలంలో తనకు సహకరించిన తోటి ఎంపీటీసీలకు, సర్పంచ్ లకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ఎంపీటీసీగా నన్ను గెలిపించి నాకు సహకరించిన మంగపేట గ్రామస్తులకు, కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.







## కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య- పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద విరసం ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా కరపత్రాలు ఆవిష్క రించారు. విరసం ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా సదస్సు నుజులై 4 2024 సుందరయ్య విజ్ఞాన కేంద్రం, హైదరాబాద్ లో జరిగే సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, మేధావులు, కార్మికు, కర్షక, విద్యార్థి, యువజన, మహిళాలు పాల్గొని విజయవంతం చేయాలనీ విరసం నాయకులు కోరారు. ఈ కార్యక్రమం లో విరసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి , పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, శ్రీపతి రాజగోపాల్ , పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, నారా వినోద్ పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈ సి మెంబెర్ సత్యనారాయణ,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెంబెర్,బండారి రాజలింగం , రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల మల్లన్న తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్, గుమ్మడి కొమురయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్, గాండ్ల మల్లేశం, తెలంగాణ రైతు కూలి పోరాట సమితి, పెద్దపల్లి జిల్లా కన్వీనర్, వెల్తురు సదానందం, ప్రజా సంఘాల నాయకులు, పులిపాక రవీందర్, ప్రజా సంఘాల నాయకులు,భూపెల్లి సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు దస్తగిరి లు ఉన్నారు.

## భూ సర్వే పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఉన్న భూ సమస్యల పరిష్కారం, వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ సంబంధించిన భూ సర్వే ప్రక్రియ వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం భూ సర్వేపై మండల సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ వివాదాల పరిష్కారం కోసం సరిహద్దు సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఎన్టీపీసీ భూ సేకరణ నిమిత్తం సదరు భూములు ఎవరి ఆధీనంలో ఉన్నాయో తెలియజేస్తూ ఎంజాయ్మెంట్ సర్వే రైతుల వారీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో భూ సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్త్యాల లో సింగరేణి సోలార్ లైట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి సింగరేణి సంస్థ ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ కు తాజా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రామగిరి లావణ్య నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో ఆర్జీ 1. జిఎం కు సోలార్ లైట్లు కావాలని జిఎంను కోరగా ఆయన మంజూరు చేసినట్లు లావణ్య తెలిపారు. అలాగే మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో లైట్లు అందజేయడం జరిగిందని గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతామని అన్నారు.

## నిరుద్యోగ సమస్యపై ఎమ్మార్వోకి వినతి

**సూర్య చిగురుమామిడి.**

నిరుద్యోగ సమస్యపై మండల ఎమ్మార్వోకు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్స రాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అవలంబిస్తుందని పద్ధతి మార్చుకుంటే బిఆర్ఎస్ కు పట్టిన గతి కాంగ్రెస్ పార్టీకి పడుతుందని సంపత్ తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగు తుందని నిరుద్యోగుల సమస్యపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అచ్చ రవీందర్, పోలో సంతోష్, సదా చారి, బుర్ర శ్రీనివాస్ ,శ్యామకూర శేఖర్ రెడ్డి, BJYM మండల ప్రధాన కార్యదర్శి గుల్ల సాయి కృష్ణ ,గోలి ప్రతినవ్ రెడ్డి సాయి మీరిదొడ్డి ప్రశాంత్ పెంటం కళ్యాణ్ పూదరి అశోక్ , ఏరోజు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్.**

హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో మంగళవారం అనుమానాస్పద స్థితిలో గాజ బోయినమల్లయ్య (37) అనే రైతు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... శంకరపట్నం మండలం అంబాల గ్రామానికి చెందిన మల్లయ్య తన అత్తగారిచ్చిన పొలము తో పాటుగా, అత్తగారి పొలం సాగు చేసేందుకు కేజీ ట్రాక్టర్ తో దున్నేందుకు సోమవారం సాయంత్రం వెళ్ళాడు. సాయంత్రం మల్లయ్య భార్య లావణ్య ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. అదే గ్రామానికి చెందిన మల్లయ్య స్నేహితుడు హరీష్ కు ఫోన్ చేసి మల్లయ్య ఆచూకీ కనుగోమని చెప్పగా ఎ%శీ%తకీ లభించలేదు. మంగళవారం తెల్లవారుజామున అంబాల ప్రభాకర్ అనే రైతు కు చెందిన వ్యవసాయ భూమిలో కేజీవిల్ ట్రాక్టర్ సమీపంలో బురదలో పడి మృతి చెందినట్లు సమాచారం అందుకున్న పోలీసులు సీఐ బొల్లం రమేష్ ఎస్సై సాంబయ్య వారి సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు లావణ్య మల్లయ్య ను కేజ్ విల్ ట్రాక్టర్ తో తొక్కి చంపినట్లు అనుమానం తో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు మల్లయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి

**-ఏబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు**

**సూర్య కరీంనగర్ టౌన్**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసాలకు గురవుతున్నారు గత BRS ప్రభుత్వం నిరుద్యోగులకు మొండి చేయి చూపించినట్లే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పంతాల నడుస్తూ హామీల నెరవేర్చకుండా మోసం చేస్తుంది. ఈ మోసాలను ఎండ కడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ నిరుద్యోగుల తరఫున ఈరోజు కరీంనగర్ గీత భవన్ చౌరస్తా వద్ద నిరసన తెలుపడ్డం జరిగింది .ఈ సందర్భంగా ఏబివిపి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ గ్రూప్ అండ్ ఫీలింగ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలని అదేవిధంగా గ్రూప్-2,గ్రూప్-3 నోటిఫికేషన్లు అదనంగా పోస్టులను పెంచాలని 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని, డిమాండ్ చేశారు.అలాగే ఎన్నికల్లో భాగంగా హామీలు ఇచ్చినటువంటి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానని విద్యార్థులకు నిరుద్యోగులను నమ్మించి తాను గద్దెనెక్కి విద్యార్థులను నిరుద్యోగులను విస్మరించి విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాడు. నిరుద్యోగ వ్యతిరేక పాలనకు అంతమొందించి విద్యార్థి నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని లేని పక్షంలో ఏబీవీపీ ఉద్యమాలకు రూపం దాలుస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బామాండ్ల నందు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు, శ్రీ వర్ధన్, వంశీ, ప్రశాంత్, విష్ణు, వీగణేష్ తదితరులు పాల్గొన్నారు

## బీజెవైఎం ఆధ్వర్యములో తహసీల్దార్‌కు వినతి పత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయాల ముందు కొత్తపల్లి భారతీయ జనతా యువ మోర్చ మండల అద్యక్షుడు బొల్లవేణి ప్రశాంత్ ఆధ్వర్యములో నిరసన మరియు వినతి పత్రం ఇవ్వడంజరిగింది. బొల్లవేనిప్రశాంత్ మాట్లాడుతూ బీజెవైఎం ఆధ్వర్యములో నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు.గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి,గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలనీ,25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను పోస్ట్ పోన్ చేసి నూతన తేదీలను ప్రకటించాలి. , అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థుల కి 33% రిజర్వేషన్ ను కేటాయించాలి,జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బైరెడ్డి వంశీ, బోనాల పర్శారం , జిట్టవెనీ వెంకటేష్ , దేవేందర్, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.